న్యూ అపొస్తలిక్ చర్చ్
ఇండియా

# కృతజ్ఞతార్పణ 2024

ప్రియమైన సహోదర మరియు సహోదరీలారా,

మనము ఎదుగుచుండగా, మనకు ఇవ్వబడిన దాని విషయములో ‘‘కృతజ్ఞత’’ కలిగి యుండునట్లు మన తల్లి దండ్రులు మనకు నేర్పించిరి తద్వారా మనము పొందియున్న వాటికి విలువనిచ్చి మెచ్చుకొందుము . వేగముగా గతించిపోవుచున్న ఈ ప్రపంచములో, మనము వారము వెంబడి వారమునకు మరియు సంఘటన వెంబడి సంఘటనకు సాగిపోవుచున్నాము. మనము క్షణములను ఆస్వాదించుటకు, అనుభవములను ధ్యానించుటకు, మరియు మన చేతులలో ఉన్న చిన్న అవకాశములను గణించుటకు అరుదుగా సమయము వెచ్చించునట్లుగా అనిపించుచున్నది.

అక్టోబరు 6, 2024 ఆదివారమున మన చర్చిచే నిర్వహించబడు కృతజ్ఞతార్పణ దినమును మనము సమీపించుచుండగా, దేవుడు చేసిన అద్భుతమైన కార్యములు మరియు ఆశ్చర్యమైన విషయమై మనము ఆగి వాటిని పరిశీలించుదాము (1దినవృత్తాంతములు 16:12). దేవుడు మనకు జీవితము నిచ్చెను; మనము ఆయన యొక్క గొప్ప సృష్టిలో భాగమైయున్నాము. దేవుడే ప్రభువైయున్నాడు మరియు తన సృష్టిని సంరక్షించుట కొనసాగిస్తాడు. దేవుడు మనలను ప్రేమించుచున్నాడు, మన ప్రవర్తన ఎలా ఉన్నా మానవులను త్రోసి వేయక మన యెడల ఆయన తన దయను కొనసాగించును. దేవుని ప్రేమ, కృప మరియు విశ్వసనీయత మీద మనము ఆధారపడి ఉండగలము.

యన్ఎసి కీర్తనల పుస్తకములోని 177వ కీర్తన (మన పాటల పుస్తకములో 63 పాటయందు) ‘‘నీవు పొందిన దీవెనలను లెక్కించుము, ఒక్కొక్కదానిని వరుసగా వ్రాయుము’’, మన కొరకు ఆయన ఇచ్చిన మంచి సలహా, సమస్తమును దేవుని నుండే అనుగ్రహించబడతాయి మరియు మనము పూర్తిగా ఆయన మీదే ఆధారపడియున్నాము. మన జీవితములు పరస్పరముగా మిక్కిలి భిన్నముగా ఉన్ననూ, ఈ సృష్టి మనందరిదిను, మనమందరము బహుమానములు పొందియున్నాము, మరియు దేవుని ప్రేమను, మనలను కప్పుచున్న ఆయన కృప మరియు విశ్వాస్యతను అనుభవించుచున్నాము. మన రక్షణను మరియు ఆయనతో మన నిత్య సహవాసమునకై ఆయన ఎదురుచూచుచున్నాడు. అదనముగా, మనలో ప్రతి ఒక్కరము మన జీవితములో పొందిన అనేక ఇతర దీవెనలను కూడా మనము చెప్పగలము.

మనము మన త్రియేక దేవుణ్ణి ఆరాధించునప్పుడు మనము మన స్తుతిని, ఆరాధనను కృతజ్ఞతార్పణను చెల్లించుటకు ప్రేరేపించబడుచున్నాము. మన కానుకలు తీసుకొచ్చుట, సువార్త ప్రచురించుట, సహాయము చేయుట, దేవుని సేవలో పనిచేయుట, మన పొరుగు వానితో పంచుకొనుచు సృష్టి మరియు మన కుటుంబము యెడల భాధ్యతగా ప్రవర్తించుట ద్వారా మన కృతజ్ఞతను చూపించగలము.

విధేయత, ఓర్పు, ప్రేమ మరియు కృతజ్ఞతతో మన విశ్వాస గమ్యమువైపు ముందుకు వెళ్ళుదము: మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తిరిగి రాకడ.

కెనడా జిల్లాలోని అపొస్తులులు మరియు బిషప్‌లతో ఏకమై మీ కుటుంబములో మరియు సంఘములో మిక్కిలి ఆనందము మరియు శాంతిని కలిగిన దీవెనకరమైన కృతజ్ఞతార్పణ దినమును కోరుచున్నాము.

త్రికరణశుద్ధిగా,

మార్కు వోల్

**Thanksgiving**
6 October 2024
Telugu